డీఎస్పీ జీవన్ రెడ్డికి సన్మానం



డీఎస్పీ జీవన్ రెడ్డిని శాలువాతో సన్మానిస్తున్న దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్, మున్సిపల్ మాజీ చైర్మన్ దిగంబర్‌రావ్ పాటిల్

ఎదులాపురం, ఫిబ్రవరి 23 : ఆదిలాబాద్ డీఎస్పీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎల్ జీవన్ రెడ్డిని శుక్రవారం పలువురు సన్మానించారు. దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్, మున్సిపల్ మాజీ చైర్మన్ దిగంబర్‌రావ్ పాటిల్ ఆదిలాబాద్‌లో డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గతంలో జిల్లాలో పని చేసిన అనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆదిలాబాద్‌కు తిరిగి రావడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మహేందర్, మోహన్, రఘునాథ్, గేడం సాగర్, సూరజ్ సొన్‌కాంబ్లే, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి

ఆదిలాబాద్‌లోని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని మాదిగ జేఏసీ జిల్లా నాయకుడు మల్యాల మనోజ్ అన్నారు. ఈ విషయమై డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డిని శుక్రవారం కలిసి సమస్యను విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఆయన త్వరలోనే ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. అంతకుముదు మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో డీఎస్పీని ఘనంగా సన్మానించారు. కలిసిన వారిలో జిల్లా కమిటీ సభ్యులు నక్క రాందాస్, సరోజ, లింగంపల్లి ప్రసన్నకుమార్, రవికుమార్, కత్తి గంగాధర్, మహేందర్, భూమన్న, శ్రీనివాస్ ఉన్నారు.

డీఎస్పీని కలిసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ఆదిలాబాద్ నూతన డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జీవన్‌రెడ్డిని నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి స్వీట్లు తినిపించారు. గతంలో ఎస్ఐగా పని చేసిన సమయంలో ఉన్న పరిచయాన్ని గుర్తు చేశారు. ఆయన వెంట అరుగుల స్వామి ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

నూతన డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. కలిసిన వారిలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సాయి చరణ్ గౌడ్, ఎస్టీ సెల్ చైర్మన్ ఆనంద్‌రావ్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేశ్ రెడ్డి, ఎస్సీ సెల్ చైర్మన్ రాహుల్, మావల మండలాధ్యక్షుడు శేఖర్, నాగరాజ్, నాయకులు ఉన్నారు.

ఉన్నత లక్ష్యాలను అలవర్చుకోవాలి

నార్నూర్, ఫిబ్రవరి 23 : విద్యార్థి దశ నుంచే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను అలవర్చుకోవాలని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరీబాయి అన్నారు. మండలంలోని జామడ గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలికల పాఠశాలను శుక్రవారం సందర్శించారు. విద్యార్థులను వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. వంటశాలలో మధ్యాహ్నభోజనం, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశలో కష్టపడి చదివి భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంగా చదివి ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. పలు సమస్యలను ఉపాధ్యాయులు విన్నవించగా సంబంధితశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఆమె వెంట ఆదిలాబాద్ జిల్లా జీసీడీవో మెస్రం ఛాయా, కుమ్రం భీం జిల్లా జీసీడీవో శకుంతల, ప్రధానోపాధ్యాయుడు చౌహాన్ నెహ్రూ, వార్డెన్ మెస్రం మాల్కు, ఉపాధ్యాయులు ఉన్నారు.

పన్నుల వసూళ్ల ప్రక్రియ పరిశీలన

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 23 : ఆదిలాబాద్ పట్టణ ప్రజలు ఆస్తి పన్ను, నల్ల పన్నులను సకాలంలో చెల్లించి అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ సూచించారు. పన్నుల వసూళ్లపై పురు యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో శుక్రవారం ఈ ప్రక్రియను కమిషనర్ పర్యవేక్షించారు. ఈ క్రమంలో పలు దుకాణాదారులు పన్నులు చెల్లించకపోవడంతో వారి దుకాణాలను అధికారులు సీజ్ చేశారు. స్పందించిన పలువురు దుకాణ యజమానులు వెంటనే పన్నులు చెల్లించాలన్నారు. ఆయన వెంట అధికారులు ఉన్నారు.

లక్పతి దీదిపై శిక్షణ తరగతులు

జైనథ్, ఫిబ్రవరి 23: మండల కేంద్రంలోని ఇందిరమ్మ మండల సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం (ఎన్ఆర్ఎల్ఎం) లక్పతి దీదిపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ డీఆర్‌డీవో శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు లక్షాధికారులను చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా మహిళా సంఘాలకు జీవనోపాదులు కల్పించి వారికి మార్కెటింగ్ కల్పిస్తూ ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా బలోపేతం చేయడానికి వారికి నైపుణ్యాలను పెంచడానికి ప్రతి గ్రామ సంఘం నుంచి 80 మంది మహిళలను ఎంపిక చేసుకొని వారి వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చాలన్నారు. ఈ శిక్షణ తరగతులు రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐబీ, డీపీఎం హేమలత, స్త్రీనిధి ఆర్ఎం పూర్ణచందర్‌రావ్, ఏపీఎం భగవాండ్లు, కిరణ్, రాజారెడ్డి, సీబీవో ఆడిటర్ శ్రీనివాస్, సీసీలు నాందేవ్, శ్రీనివాస్ రెడ్డి, సురేశ్ రెడ్డి, బేల, జైనథ్ మండలాల వీవోఏలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అదనపు డీఆర్డీవో శ్రీనివాస్

ఏపీడీ శ్రీనివాస్‌కు సన్మానం

మండలానికి మొదటిసారిగా వచ్చిన ఏపీడీ శ్రీనివాస్‌ను జైనథ్, బేల మండలాల వీవోఏలు, ఐకేపీ సిబ్బంది శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఏపీఎంలు భగవాండ్లు, రాజారెడ్డి, వీవోఏల సంఘం నాయకులు ప్రవీణ్, గంగాధర్, వీవోఏలు, సీసీలు పాల్గొన్నారు.

దుండగులపై చర్యలు తీసుకోవాలి

పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న మండల నాయకులు

తాంసి, ఫిబ్రవరి 23 : మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం బోరపల్లి గ్రామంలోని మహాత్మా జ్యోతిబా పూలే సావిత్రీబాయి పూలే దంపతుల విగ్రహాలను ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శుక్రవారం మాలీ, బీసీ సంఘాల నాయకులు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంటనే కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాలీ సంక్షేమ సంఘం మహాజన్ చౌదరి ఊశన్న, బీసీ సంఘం మండలాధ్యక్షుడు అక్కల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ స్వప్న రత్న ప్రకాశ్, క్రాంతి యువజన సంఘం ఉపాధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, సంఘం సభ్యులు గంగారాం, విఠల్, దీపక్, ఆశన్న, దశరథ్, సాయిరాం పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

బోథ్, ఫిబ్రవరి 23 : అందూర్ గ్రామానికి చెందిన గ్రామ పటేల్ భార్య నైతం నాగుబాయి, పంద్రం నగేశ్ ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం ఆదిలాబాద్ మాజీ ఎంపీ నగేశ్ పరామర్శించారు. ఆయన వెంట బోథ్ సొసైటీ చైర్మన్ ప్రశాంత్, బీఆర్ఎస్ నాయకులు రాజేశ్వర్‌రెడ్డి, ఎం రాజేశ్వర్, తులసీరాం, డిగోడే విష్ణు, రామారావ్, గ్రామ పటేల్ జంగు బాపు, శంభు, మారన్న ఉన్నారు.



పరామర్శిస్తున్న మాజీ ఎంపీ నగేశ్

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

బోథ్, ఫిబ్రవరి 23: కౌఠ(బీ), నారాయణ్‌పూర్, పొచ్చెర గ్రామాల్లో శుక్రవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి ప్రారంభించారు. ఆయా గ్రామాల్లో రోడ్ల నిర్మాణాలకు రూ.5 లక్షల చొప్పున ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద మంజూరయ్యాయి. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వసంత్‌రావ్, ఇట్టెడి రాజారెడ్డి, నాగభూషణ్‌రెడ్డి, సాయికిరణ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, గంగాధర్, సీహెచ్ రవీందర్ పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్‌కు సన్మానం

బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బొడ్డు గంగారెడ్డితో పాటు వైస్ చైర్మన్ ఆడె వసంత్‌రావ్‌ను శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో తేజాపూర్ మాజీ సర్పంచ్ ప్రపుల్‌చందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల శ్రీకాంత్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి. మహేందర్, గుడాల శేఖర్, అరుణ్‌రెడ్డి, శ్రీకాంత్, మద్దెల మహేశ్, రవికాంత్ పాల్గొన్నారు.



కౌఠ(బీ)లో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ గంగారెడ్డి

అభివృద్ధి పనులకు భూమి పూజ

పనులు ప్రారంభిస్తున్న జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్ రెడ్డి

జైనథ్, ఫిబ్రవరి 23: ఉపాధి హామీ పథకం కింద జామిని గ్రామంలో రూ.8 లక్షలు, భోరజ్ గ్రామంలో రూ.5 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు శుక్రవారం జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్ రెడ్డి భూమి పూజ చేశారు. సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంతోష్, భూమారెడ్డి, పోతా రెడ్డి, గంగారెడ్డి, రాజారెడ్డి, మాజీ సర్పంచ్ భూమయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో నైపుణ్య అభివృద్ధి

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 23 : తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ టాస్క్ ఆధ్వర్యంలో ఆప్టిట్యూడ్ అండ్ రీజనింగ్ అంశంపై రెండు రోజుల నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాన్ని పాలిటెక్నిక్ కళాశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఐటీ హబ్ రీజినల్ సెంటర్ మేనేజర్ రఘుతేజ, టాస్క్ కళాశాల ఇన్‌చార్జి జ్యోత్స్నారాణి మాట్లాడుతూ విశ్లేషణ, లాజికల్ డిసిషన్ మేకింగ్, సమస్యల పరిష్కారం, టైం మేనేజ్మెంట్ వంటి నైపుణ్యాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భరద్వాజ, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 23: తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ డీ సునీల్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు కాత్లే పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇంద్రవెల్లిలో శోభాయాత్ర

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 23: మండల సనాతన ధర్మ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం నారాయణ మహారాజ్, రాంసింగ్ మహారాజ్ సమక్షంలో భారీ శోభాయాత్ర నిర్వహించనున్నట్లు ఇంద్రవెల్లి గ్రామపటేల్, పీఏసీఎస్ చైర్మన్ మారుతిపటేల్‌డోంగ్రే, మండల సనాతన ధర్మ సేవా సమితి సభ్యులు విశ్వనాథ్‌ఫడ్, దేవీదాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వెయ్యి మంది యువకులు ఏకరూప దుస్తులతో భవ్య దివ్య భారీ శోభాయాత్ర మండల కేంద్రంలోని సాయినగర్ హనుమాన్ మందిరం నుంచి మండలంలోని అందునాయక్‌తండా వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంతో పాటు ఇచ్చోడ, సిరికొండ మండలాలకు చెందిన యువకులు పాల్గొంటారని తెలిపారు.

ఎమ్మెల్యే మృతి పట్ల సంతాపం

భీంపూర్, ఫిబ్రవరి 23: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడం ఎంతో బాధకరమని బీఆర్ఎస్ మండల కన్వీనర్ మేకల నాగయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాంసి, భీంపూర్ మండలాల్లోని బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు నందిత అంతిమయాత్రలో పాల్గొనేందుకు హైదరాబాద్‌కు బయలు దేరి వెళ్లారు.

ఎంపీడీవోకు సన్మానం

ఎంపీడీవోను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

ఇచ్చోడ, ఫిబ్రవరి 23 : మండలానికి నూతనంగా వచ్చిన ఎంపీడీవో లక్ష్మణ్‌ను శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రజాప్రతినిధులు శాలువాతో సన్మానించారు. నాయకులు పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ఎంపీపీ జాకు, ఎంపీటీసీ శివకుమార్, జావిద్, నాయకులు అలాం పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ

డైరీని ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్

ఎదులాపురం, ఫిబ్రవరి 23 : టీఎన్జీవోస్ రూపొందించిన డైరీని డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ శుక్రవారం జిల్లా కార్యాలయంలోని ఛాంబర్‌లో ఉద్యోగులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ మాట్లాడుతూ ఉద్యోగులకు ఎంతో ఉపయోగపడే విధంగా డైరీని రూపొందించారని తెలిపారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో కార్యాలయ పర్యవేక్షకులు గోపిగుజారాతి, రవీందర్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు శ్రీకాంత్ రెడ్డి, గంగారెడ్డి సునీత, కిరణ్, ఇంద్రవేణి, రాజు, ప్రభాకర్, చైతన్య, శ్రీనివాస్, రాజేందర్ పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి

పనులు ప్రారంభిస్తున్న జడ్పీటీసీ చంద్రకళ

ఇచ్చోడ(సిరికొండ), ఫిబ్రవరి 23: సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని జడ్పీటీసీ చంద్రకళ రఘురాం అన్నారు. శుక్రవారం సిరికొండ మండలం చిమ్మన్‌గూడి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మారుతి, జంగు బాబు, నైతం సుదర్శన్ పాల్గొన్నారు.

బ్యాక్‌లాగ్ పోస్టులు ప్రకటించాలి

మాట్లాడుతున్న యువకులు

ఉట్నూర్, ఫిబ్రవరి23: ఐటీడీఏ పరిధిలోని బ్యాక్‌లాగ్ పోస్టులను అధికారులు ప్రకటించి ఏజెన్సీ డీఎస్సీ పెట్టాలని డీఎస్సీ సాధన కమిటీ సభ్యులు పెందూర్ దీపక్, జాదవ్ సోమేశ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ నాయకుడు, ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పాదయాత్ర చేపట్టిన సమయంలో తాము వినతిపత్రం సమర్పించామన్నారు. ప్రభుత్వం ఏర్పాటుకాగానే ఏజెన్సీ డీఎస్సీ నిర్వహిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు సీఎంతో మాట్లాడి ఏజెన్సీ డీఎస్సీ నిర్వహణకు కృషి చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు కిశోర్, అరవింద్, జాలింషా, ఓంప్రకాశ్, ఉమాజీ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 23 : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని డిగ్రీ ఉత్తీర్ణులైన నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థుల నుంచి ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23 నుంచి మార్చి 6వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఐదు నెలల పాటు శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు.

కొలతలపై అవగాహన కల్పించాలి

దేగామలో ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

బజార్‌హత్నూర్, ఫిబ్రవరి 23: ఉపాధి హామీ పనుల కొలతలపై కూలీలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. దేగామ, బోస్రా గ్రామాల్లో కొనసాగుతున్న పనులను ఏపీవో శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనికి తగ్గ వేతనం అందేలా కూలీలకు ఉపాధి హామీ పనుల కొలతలపై పూర్తి అవగాహన కల్పించాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. పని ప్రదేశంలో గల మాస్టర్లలోని పేర్లను చదివి రోజువారీగా కూలీల హాజరు వివరాలు నమోదు చేయాలని పంచాయతీ కార్యదర్శులు, సమెట్లకు సూచించారు. రెండు వారాలుగా పని ప్రదేశానికి సంబంధిత టీఏలు వచ్చి కొలతలు చూపించడం లేదని, ఎంత పని చేస్తే ఎన్ని డబ్బులు వస్తాయో తెలియని ఆయోమయంలో ఉన్నామని కూలీలు ఆరోపించారు. దీంతో స్పందించిన ఎంపీడీవో పని ప్రదేశం లో లేని టీఏలపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం బోస్రా గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీ నిర్వహణ పనులను పరిశీలించారు. నర్సరీల నిర్వాహకం పై అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

విద్యార్థులు తయారు చేసిన వంటలను రుచి చూస్తున్న ఉపాధ్యాయులు

జైనథ్, ఫిబ్రవరి 23 : కాన్పమేడిగూడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల వంటకాలు, పిండి వంటకాలను ప్రదర్శించారు. ఉపాధ్యాయులు, గ్రామస్తులు పిండి వంటకాలను రుచి చూసి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సత్యవాన్ చిట్టే, కొనిగెల నారాయణ, చైర్మన్ పోలవేణి అడెల్లు, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ రాంరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 23: పీఆర్టీయూ జిల్లా శాఖ క్యాలెండర్‌ను శుక్రవారం జిల్లా విద్యాశాఖాధికారి టీ ప్రణీత విడుదల చేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యాభివృద్ధికి పాటుపడాలన్నారు. నూతనంగా ఏర్పాటైనా కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నూర్‌సింగ్, నవీన్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జాదవ్ ప్రకాశ్, ఉపాధ్యక్షుడు సునీల్ కుమార్, రూపావత్ దినేశ్, సెక్రోరియల్ అధికారులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 23 : నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ సర్వీస్ సోషల్ జస్టిస్ చెంజ్ ఆఫ్ ఇండియా కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా పుదారి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా ప్రతాప్ సింగ్, ఉపాధ్యక్షుడిగా సుభాష్, మహిళా రక్షణ కమిటీ సభ్యుడిగా భూమన్న, కార్యవర్గ సభ్యులుగా రాజు యాదవ్, ప్రమోద్, జాతీయ అధ్యక్షుడిగా మంగళంపల్లి హుస్సేన్‌ను నియమించి వారికి నియామక పత్రాలు అందజేశారు. అంతకుముందు వీరు డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి మానవ హక్కుల పరిరక్షణ గురించి చర్చించారు. అంకోలి జడ్పీ పాఠశాలలో 50 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నర్సయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం సందర్శన

ఇచ్చోడ(సిరికొండ), ఫిబ్రవరి 23: సిరికొండలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని శుక్రవారం సమగ్ర శిక్ష సామాజిక పరిశీలన చేపట్టారు. హైదరాబాద్‌కు చెందిన సామాజిక, ఆర్థిక అధ్యయన కేంద్రం బృందం (సెన్) పరిశీలించి సమగ్ర శిక్ష ద్వారా అమలవుతున్న కార్యక్రమాలపై అధ్యయనం చేశారు. పాఠశాల స్థితిగతుల వివరాలు సేకరించి రికార్డులు పరిశీలించారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలు, మౌలిక వసతులు, ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాలు, సమగ్ర శిక్ష అభియాన్ అమలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు కావాల్సిన ఆయా సౌకర్యాలు, వసతులు, వివరాలు సేకరించారు. జిల్లాలో ఎంపికైన పాఠశాలలను తనిఖీ చేసి సంబంధిత వివరాలను డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌కు నివేదికను పంపనున్నట్లు తెలిపారు.

ప్రత్యేకాధికారితో మాట్లాడుతున్న ఆడిట్ బృందం సభ్యులు

ప్రత్యేకాధికారి సంధ్యారాణి పాఠశాలకు కావాల్సిన మౌలిక వసతుల గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి చంద్రశేఖర్, రీసెర్చ్ సూపర్‌వైజర్ రేణుక పాల్గొన్నారు.

బదిలీలు, ఉద్యోగోన్నతులు నిర్వహించాలి

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 23 : రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదిలీలు, ఉద్యోగోన్నతులు వెంటనే నిర్వహించాలని ఎన్టీయూటీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్‌లోని ఎన్టీయూ భవన్‌లో నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రభుత్వం తక్షణమే విద్యా వ్యవస్థలో ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో మౌలిక వసతులకు సంబంధించి స్కావెంజర్లను నియమించాలని, డీఎస్సీ ద్వారా రాష్ట్రంలో పది వేలకు పైగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవీంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి జాదవ్ అశోక్, పూర్వ జిల్లా అధ్యక్షుడు చిలుక విలాస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎన్టీయూ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్

28లోగా వివరాలను సంక్షిప్తం చేయాలి

బోథ్, ఫిబ్రవరి 23 : స్వయం సహాయ సంఘాల వివరాలను సంక్షిప్తం చేయడంలో చాలా నిర్లక్ష్యం చేస్తున్నారని, ఈ నెల 28వ తేదీలోపు లోకస్ యాప్‌లో సంఘాల సభ్యులు వివరాలను సంక్షిప్తం పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి, డీఆర్డీఏ పెన్షన్ డీపీఎం శేషారావ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో మండలంలోని సీసీలు, 35 గ్రామ సంఘాల వీవోఏలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజుల నుంచి లోక సంఘాల వివరాల సంక్షిప్తంపై పని చేస్తున్నామని, అయినప్పటికీ లక్ష్యం సాధించడంలో చాలా వెనుకబడి ఉన్నామన్నారు. వీవోల వారీగా సంఘాలు చేయాల్సిన లక్ష్యం ఎంత చేసింది, ఇంకా చేయాల్సి ఎంత ఆప్లయ్ చేయాల్సిన సంఘాల ఎన్ని, లాక్ పడ్డ సంఘాలు ఎన్ని, ఎన్నారంలో ఉన్న సంఘాలు ఎన్ని ఈ విధంగా వీవోల వారీగా వీవోల నుంచి రిపోర్ట్ సేకరించారు. తప్పులు దొర్లకుండా ముందు జాగ్రత్తగా సంఘాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించిన తర్వాత మాత్రమే దాటని సంక్షిప్త చేయాలన్నారు. సమావేశంలో సీసీలు సంజీవ్, గంగాధర్, లక్ష్మయ్య, మౌనిక, శకుంతల, సుభద్ర, పోసాని, అకౌంటెంట్ సర్వేశ్వర్, ఆపరేటర్ అశోక్, జ్యోతి వర్మ, ఆఫీస్ బాయ్ పోశెట్టి, వీవోఏలు పాల్గొన్నారు.

కనుల పండువగా రాముల గుట్ట జాతర

తాంసి, ఫిబ్రవరి 23 : పాలోడి గ్రామ సమీపంలోని రాములగుట్టపై వెలసిన శ్రీ రామ ఆలయంలో భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. శుక్రవారం నాలుగో రోజు రాములగుట్ట జాతర జోరుగా కొనసాగింది. వేద పండితుల మంత్రోచ్చారణ